TELUGU

# శ్రీ సాయి దివ్య పూజ

(సుఖ, శాంతి, సమృద్ధి మరియు కీర్తి ప్రాప్తి కొరకు
చమత్కారమైన అద్భుత దివ్య పూజ)

## సబ్ కా మాలిక్ ఏక్

శ్రద్ధ

సబూరి




రచయిత్రి

**కె. పద్మావతి** (సాయిమా)

(బి.ఎ.ఎల్.బి. డి.పి.ఎ. డి.సి.ఎ. డి.పి.ఆర్.)



సాయి పబ్లికేషన్స్ : 201, ఎస్-54, "జనని రెజన్సీ విల్లా" అనూప్‌నగర్ ఎక్స్‌టెన్షన్,
ఇందోర్ - 452 008 (మ.ప్ర.) ఫోన్ : 0731-4062256, 9425311812



అనంతకోటి బ్రహ్మాండ నాయక రాజాధి రాజ యోగిరాజ పరబ్రహ్మ
శ్రీ సచ్చిదానంద సద్గురు సాయినాథ్ మహారాజ్‌కి జై

ఓం శ్రీ సాయి గణేశాయ నమః

# శ్రీ సాయి దివ్య పూజ

(సుఖ, శాంతి, సమృద్ధి మరియు కీర్తి ప్రాప్తి కొరకు
చమత్కారమైన అద్భుత దివ్యపూజ)

**శ్రీ సాయి బాబా సంస్థాన్, షిర్డి ద్వారా ప్రచురించిన "శ్రీ సాయి సచ్చరిత్ర" గ్రంథంలో స్పష్టంగా వివరించబడినది శ్రీ సాయిబాబా ఉపవాసం మరియు వ్రతాలను ఇష్టపడేవారు కాదు.**

రచయిత్రి

**కె. పద్మావతి**

(బి.ఏ.ఎల్.ఎల్.బి. డి.పి.ఎ. డి.సి.ఎ. డి.పి.ఆర్.)

ప్రకాశకుడు :

**సాయి పబ్లికేషన్స్**

ఫ్లాట్ నెం. 201, ఎన్-54, "జనని రెజన్సి విల్ల"
అనూప్‌నగర్ ఎక్స్‌టెన్షన్, ఇండోర్ - 452 008 (మ.ప్ర.)
ఫోన్ : 0731 - 4062256, 94253 11812
Email : sai_publications@yahoo.co.in.

ప్రకాశకులు :

**సాయి పబ్లికేషన్స్**

ఫ్లాట్ నెం. 201, ఎన్-54, "జనని రెజన్సి విల్ల"
అనూప్‌నగర్ ఎక్స్‌టెన్షన్, ఇండోర్ - 452 008 (మ.ప్ర.)
ఫోన్ : 0731 - 4062256, 94253 11812
Email : sai_publications@yahoo.co.in.

**రెండవ ముద్రణ : 2012**

**మొదటి ముద్రణ : 2009**

**హింది మొదటి ముద్రణ : 2006**

**వెల : రూ. 8/-**

®

**సర్వాధికారాలు ప్రకాశుకులాధీనంలో వున్నవి.**

**ముద్రణాలయం :**

**ప్రింట్‌వెల్ ఆఫ్‌సెట్ ప్రింటర్స్, ఇండోర్**

ఈ పుస్తకంలో తప్పులు లేకుండా వుండటానికి మా శక్త్యానుసారం ప్రయత్నం చేసాము. అయినప్పటికి మీకేమైన తప్పులు అనిపిస్తే క్షమార్హులము. ఆ తప్పులను దయచేసి మా దృష్టిలోనికి తీసుకురాగలరు. భవిష్యత్తులో ఆ తప్పులను సరిదిద్దుకోగలము.

భారతీయ కాపీరైట్ ఆక్టు అనుసారంగా ఈ పుస్తకంలో ఇవ్వబడిన సామాగ్రి పూర్తిగా కె. పద్మావతి యొక్క స్వయం హక్కు గలవి. ఇందునుండి ఏ మాత్రం గూడ తీసుకొని ఎవరైన ప్రచురించినచో వాటికి వ్యతిరేకంగా అయ్యే న్యాయాలయ ఖర్చులు, నష్టపరిహారానికి బాధ్యులు కాగలరు. న్యాయాలయ లావాదేవీలన్ని ఇండోర్ జ్యూరిస్టిక్షన్‌లో మాత్రమే.

# ప్రస్తావన

ప్రియమైన సాయి భక్తులకు, "**సాయిరాం**".

నేను శ్రీ సాయిబాబా గారి మహిమను ప్రచారం చేసే మిషన్ "సాయి మిరాకల్స్" మరియు "హమారె షిర్డివాలె సాయిశ్రీ షెహన్‌షాహోంకా షెహన్‌షా, షెహన్‌షాహోంకా సిర్మోర్" "శ్రీ సాయిధ్యాన్" "మేరె షిర్డి సాయి మహాన్", శ్రీ సాయి దివ్యపూజా కి మహిమ" "శ్రీ సాయి దివ్యపూజ (హిందీ, మరాఠీ, గుజరాతీ) "సాయిమానే తంత్ర్, మంత్ర్ సే కైసే బచాయా?" "ఉజలీ కిరణ్" (భజన ప్రార్ధన, సాయి గాయత్రి మంత్రం నా సుపుత్రుడు చి॥ సాయికృష్ణ ద్వారా గాయబడినది) లకు దొరుకుతున్న సఫలత మాపై వున్న బాబా గారి యొక్క కృపాకటాక్షములకు నిదర్శనం.

"**శ్రీ సాయి దివ్య పూజ**"కు హింది, మరాఠి, గుజరాతి భాషలలో చాలా ప్రఖ్యాతి లభించినది. హింది మూడవ, గుజరాతీ ద్వితీయ ముద్రణలు వచ్చినవి. ఈ దివ్య పూజననుసరించి పూజ చేసిన చాలా మంది శ్రీ సాయి భక్తులకు వాళ్ళ వాళ్ళ మొక్కులు తీరుతున్నవి. ఆ భక్తుల ముఖ వర్చస్సు మరియు ప్రసన్నతే నా ప్రయత్నం ఫలించుతున్నదానికి నిదర్శనం. ఈ పుస్తకం యొక్క ద్వితీయ ముద్రణ **"దేవి అహల్య విశ్వవిద్యాలయం, ఇండోర్ భాష మరియు సంస్కృతి అధ్యయన పాఠశాల"** యొక్క ఆచార్యులు **"డా॥ శ్రీ మిధిల ప్రసాద్ త్రిపాఠి"** గారి ద్వారా ప్రశంసలు అందుకున్నది.

ఈ పుస్తకంలో యివ్వబడిన పూజావిధి మరి యే ఇతర పుస్తకంలో ఇవ్వబడలేదు. 32 సం॥ల సాయిశ్రీ యొక్క భక్తిలో ఆయన ద్వారా ప్రేరేపించబడి, ఈ పూజ విధి నా ద్వారా తయారు చేయబడినది. ఈ పూజవల్ల అనేకానేకసార్లు నా కోరికలు నెరవేరినవి. నా ద్వారా ఇతరులకు ఈ పూజ విధి చెప్పబడి వాళ్ళు కూడా మంచి ఫలితాలు పొందినారు. ఈ పూజ పుస్తక రూపంలో వచ్చేముందు మౌఖికంగా చాలామందికి నా ద్వారా చెప్పబడడం

జరిగింది. ఈవిధంగా లాభం పొందిన వారి సంఖ్య లెక్క చెప్పలేనివి. ప్రస్తుతం ఈ పూజ పుస్తక రూపంలో వచ్చిన పిమ్మట ఇంకను చాలామంది లాభాన్వితులు అవుతున్నారు. ఈ పుస్తకం యొక్క సఫలత చూసి కొద్దిమంది పుస్తకాన్ని మార్చి కూర్చి పూజను తమకు తగ్గరూపంలో చేకూర్చి వాణిజ్యం చేసుకుంటున్నారు. శ్రీ సాయిబాబా వారికి సద్బుద్ధిని ప్రసాదించగలరు.

ఈ పూజ ద్వారా లాభాన్వితులైన కొద్దిమంది స్వానుభవాలు ఈ పుస్తకంలో తీసుకోబడినవి. భవిష్యత్తులో కూడా క్రొత్త క్రొత్త అనుభవాలు పుస్తక రూపంలో తీసుకురాగలము. దయచేసి మీరందరూ పూజ పూర్తి అయి, మీ కోరిక నెరవేరినచో మాకు స్వానుభవం పూర్తి అడ్రస్సు, ఫోన్ నెంబర్‌తో సహా వ్రాసి పంపగలరు.

ఈ పుస్తకంలో ఇవ్వబడిన ఆరు అధ్యాయాలు కాకుండా కొందరికి ఉద్యోగంలో ఉన్నతి, కొందరికి ఇల్లు, కొందరికి ఋణవిముక్తి, కొందరు పరీక్షల్లో ఉత్తీర్ణత, కొందరికి రోగవిముక్తి, శత్రుబాధల నుండి విముక్తి కలుగుతున్నవి. ఇలాంటి అనేకానేక అనుభవాలు నాకు వ్రాసి పంపుతున్నారు. అందులో నుండి ఎన్నిక చేసి ప్రచురించబడ్డ ఈ ఆరు అధ్యాయములలో మొట్ట మొదటి అధ్యాయం నా స్వానుభవం. మిగిలిన అయిదు అధ్యాయములు ఇతర సాయి భక్తులవి.

సత్య సంఘటనలపై ఆధారపడిన ఈ పుస్తకం ద్వారా శ్రీ సాయి భక్తి యొక్క పుణ్యక్షణాలను గుర్తు చేసుకుంటూ అందరూ శ్రీ సాయి భక్తిలో దృఢత, అఖండ విశ్వాసం కలిగి బాబా గారి ముందు తమ కోరికలనుంచి వారి ద్వారా ఆశీర్వాదం పొందగలరు.

శ్రీ సాయి దివ్య పూజ ద్వారా అందరూ సుఖ, శాంతి, సమృద్ధి, విద్యాబుద్ధి, ఆయురారోగ్య ఐశ్వర్యములు ఆశీర్వాద రూపంలో పొందగలగాలని నా యొక్క అభిలాష. చివరలో నేను మీ అందర్నీ ప్రార్థిస్తున్నదేమనగా ఈ పుస్తకాలను మీరు ఎన్ని పంచగలరో అన్ని పంచి శ్రీ సాయి మహిమ ప్రచారంలో నాకు సహాయం చేయగలరు. శ్రీ సాయి మీ అందరిని రక్షిస్తారు.

**జయ శ్రీ సాయిరాం**

**- రచయిత్రి**

# శ్రీ సాయి మహిమ

శ్రీ షిర్డి సాయిబాబా గారు ఒక అద్భుత యోగి. యోగులు సంసారికి ముక్తి ప్రసాదిస్తారు. **ఎంత గాఢంగా మనము శ్రీ సాయిపై విశ్వాసం కలిగి వుంటామో అంత గాఢంగాను మనకు ప్రతిఫలం దొరుకుతుంది.** ఇక్కడ గమనించవలసిందేమనగా కష్టాలు, అనుమానాలు చివరికి దృఢ విశ్వాసంగా మారుతుంది. జీవితంలో పరీక్షను ఎదుర్కొనే సమయం ప్రతి ఒక్కరికి ఎదురవుతుంది. కాని బాబా గారిపై దృఢ విశ్వాసం కలిగి శ్రద్ధాపూర్వకంగా పూజ, ధ్యానం చేస్తుంటే మనకు తప్పకుండా ఫలితం దొరుకుతుంది. శ్రీ సాయి ముఖవర్చస్సును ధ్యానంలో పెట్టుకొని, అన్యదం శరణం నాస్తి త్వమేవ శరణం అని దృఢచిత్తంతో పూజకి సంకల్పించుటయే మన సమస్త కోరికలను త్యాగం చేసినట్లని గమనించగలరు.

కొంతమంది శ్రీ సాయిని భగవంతుని భక్తునిగ అంటూంటాం కాని మాలాంటి సాయి భక్తులకు మాత్రం ఆయన సాక్షాత్ భగవంతుని అవతారమే. శరీర ధారణ చేసి దివి నుండి భువికి దిగి వచ్చిన నిర్గుణ, నిరాకార, అనంత దివ్యరూపం శ్రీ సాయి. ఆయన నివాసం షిర్డి అయినా ఆయన సర్వాంతర్యామి. ఈ విషయం భక్తులకు ఇప్పటికి అనుభూతి కలుగుతునే వుంది. శ్రీ సాయి శరణంలోకి వచ్చిన వారికి జీవితంలో దేనికి లోటుండదు. ఎవరైతే స్వచ్ఛమైన మనసుతో బాబాగార్ని స్మరిస్తారో వారికి జీవితంలో ప్రతి ఒక్క సుఖానుభూతి, ఆనందం ప్రాప్తిస్తుంది. తనయొక్క ప్రత్యేక భక్తుని కోరికలు నెరవేర్చేటటువంటి శ్రీ సాయి లీలలే అత్యంత మధురం. శ్రీ సాయి యొక్క పవిత్ర మార్గం ప్రతి ఒక్క ప్రాణి కోసం, ఏ ఒక్కజాతికోసం కాదు. ఈ సరళమైన మార్గంపై నడచిన వ్యక్తి ఎవరైనా సరే బాబా గారి కరుణకు ప్రాప్తులవుతారు.

- - - - -

# శ్రీ సాయి దివ్య పూజ

## (సుఖ, శాంతి, సమృద్ధి మరియు కీర్తి ప్రాప్తి కొరకు చమత్కారమైన అద్భుత దివ్య పూజ)

★ ఈ దివ్యపూజ గురువారం నాడు చేయాలి.

★ ఈ దివ్య పూజను మొదలు పెట్టే ముందు 5,7, 11, 21 గురువారాలు పూజ చేయుటకు సంకల్పం చేసుకోవాలి.

★ ఈ దివ్య పూజను కేవలం స్త్రీలు మాత్రమే కాదు. పురుషులు, పిల్లలు కూడా చేయవచ్చును.

★ ఈ దివ్యపూజ జాతి, మత, కుల, ధర్మ బేధాలు లేకుండా ఎవరైనా చేయవచ్చును.

★ ఈ దివ్యపూజ సంపూర్ణ శ్రద్ధ కలిగి మరియు పవిత్రమైన భావనతో చేయగలరు.

★ **ఈ దివ్య పూజ ఉపవాసం చేసి చేయకూడదు.** అనగా దివ్యపూజ చేసేవాళ్ళు ఫలహారం, భోజనం తిని చేయగలరు.

**పద్ధతి:**

ఈ దివ్యపూజ అత్యంత అద్భుత చమత్కారమైన పూజ. దివ్యపూజ చేసేముందు అరచేయంత ఒక తెల్ల రుమాలు తీసుకొని పసుపు నీళ్ళలో ముంచి, తీసి ఎండబెట్టి తయారుగా ఉంచుకోవాలి.

గురువారం నాడు తూర్పు దిశలో బాబా గారి ప్రతిమ / ఫొటో కూర్చుండబెట్టుటకై చిన్న ఆసనం తయారు చేసుకోగలరు. ఆసనంపై స్వచ్ఛమైన బట్టను పరచి బాబా గారిని కూర్చుండ బెట్టగలరు. తదనంతరం బాబాగారికి చందన తిలకం పెట్టి, తమరి



శ్రద్ధ, భక్తి, శక్తిని బట్టి సుగంధ పుష్పాలను మాలగా చేసి బాబా గారి మెడలో వేయగలరు. నేతితో దీపం వెలిగించి, అగరుబత్తి, ధూపం కూడా వెలిగించగలరు. బాబాగారి పూజలో శ్రీ గణేష్ మరియు మీ యొక్క కులదేవి / దేవత యొక్క ఫొటో / ప్రతిమ కూడా కూర్చుండబెట్టగలరు.

దివ్యపూజకు తయారు చేసుకొనిన పిదప బాబా గారి ఎదుట కూర్చొని, ఆరబెట్టి వుంచిన పసుపు రుమాలులో ఒక్క రూపాయి లేక రెండు రూపాయల బిళ్ళ పెట్టి మీ మనసులోని కోరికను బాబాగారికి చెప్పుకొని, ఆ కోరికను తీర్చమని మనసారా ప్రార్థిస్తూ 5,7,11,21 గురువారాలు ఈ పూజను చేయడానికి మొక్కుకొని ముడి కట్టగలరు. ఆ ముడిని బాబా గారి శ్రీ చరణంలో వుంచగలరు. **(మొక్కు ముడి మొదటి గురువారం మాత్రమే చేయగలరు.)**

దివ్యపూజ చేసేముందు మీ వద్ద కొన్ని విడిపూలు వుంచుకొనగలరు. ఈ పుస్తకంలో మున్ముందుగ ఇచ్చిన శ్రీ సాయి స్వరూపంకు నమస్కారం చేయగలరు. తదనంతరం శ్రీ సాయి అష్టోత్తర శతనామావళి చదవగలరు. అష్టోత్తరం చేసేటప్పుడు పూలు / పూల రేకులు బాబా గారి ఫొటో / ప్రతిమపైన వేస్తూ వుండాలి. పిదప దివ్యపూజలో యివ్వబడిన ఆరు అధ్యాయాలు చదవగలరు. మరియు శ్రీ సాయి స్మరణం చేయగలరు. హారతి చేసి ప్రసాదంలో కిచిడీని (పెసరపప్పుతో చేసిన పులగం) నైవేద్యంగా పెట్టగలరు.

మొక్కుకున్న గురువారాలు పూర్తి అయ్యేటప్పుడు ఆఖరి గురువారం నాడు ఈ పుస్తకంలో ఇచ్చిన రీతిలో ఉద్యాపన చేయగలరు. ఆఖరు గురువారం నాడు ముత్తయిదువులకు కాని,

ఆడపిల్లలుగాని, మగవారు కాని, పిల్లలైనా, పెద్దలైనా ఎంతమందిని మీరు పిలువగలిగితే అంతమందిని పిలిచి కిచిడీని ప్రసాదంగా ఇచ్చి, ఈ పుస్తకాన్ని కానుకగా ఇవ్వగలరు. మీ యిష్ట ప్రకారంగా **5,11,21,51,101** ఎన్ని పుస్తకాలైనను పంచవచ్చును. మన సద్గురువు మహిమను చాటిచెప్పే ఈ దివ్య పూజ పుస్తకం ఎవరైనను ఎన్నైనను పంచవచ్చును. ఎన్ని ఎక్కువ పంచగలరో అంత ఎక్కువ పలితం దొరుకును. శ్రీ సాయి ఆశీర్వాదం ప్రాప్తిస్తుంది.

ఈ దివ్యపూజ ఏమి తినకుండ చేయకూడదు. బాబా గారికి ఉపవాసం చేయటం ఇష్టం ఉండదు. అందుచే భక్తులు ఫలహారం / భోజనం తప్పకుండా తీసుకోగలరు. బాబాగారు చెప్పేవారు ఎవరైనా ఖాళీ కడుపుతో నన్ను స్మరిస్తే, నా పూజ చేస్తే నేను స్వీకరించను.

ఒకసారి మొక్కుకొని దివ్యపూజ పూర్తి చేసిన తరువాత మరియొకసారి కాని ఎన్నిసార్లు అయినా కాని దివ్యపూజ సంకల్పించి పద్ధతిగా పూర్తి చేయదలచినచో చేయవచ్చును. మధ్యలో ఏదేని గురువారం మీరు పుణ్యతీర్థంకు పోవుటవల్లనో, మాస ధర్మం వలనో పూజచేయలేకపోయినచో ఆ గురువారం లెక్కలోనికి తీసుకోకూడదు. తరువాత వారం పూజను కొనసాగించగలరు. మొత్తం కలుపుకొని మొక్కుకున్న గురువారాలు పూర్తి చేయాలి. మీ గృహంలోనే పూజ సంకల్పించుకొని చేయాలి.

\- - - - - -



## శ్రీ సాయి దివ్య పూజ ఆరంభం

## శ్రీ సాయి అష్టోత్తర శతనమావళి

1 ఓం శ్రీ సాయినాథాయనమ:
2. ఓం శ్రీ సాయి లక్ష్మీనారాయణాయనమః
3. ఓం శ్రీ సాయి కృష్ణరామశివ మారుత్యాదిరూపాయనమః
4. ఓం శ్రీ సాయి శేషసాయినేనమః
5. ఓం శ్రీ సాయి గోదావరితట షిర్డీవాసినే నమః
6. ఓం శ్రీ సాయి భక్త హృదాలయాయనమః
7. ఓం శ్రీ సాయి సర్వహృన్ని లయాయనమః
8. ఓం శ్రీ సాయి భూతావాసాయనమః
9. ఓం శ్రీ సాయి భూత భవిష్యద్భావ వర్జితాయనమః
10. ఓం శ్రీ సాయి కాలాతీతాయనమః
11. ఓం శ్రీ సాయి కాలాయనమః
12. ఓం శ్రీ సాయి కాలకాలాయనమః
13. ఓం శ్రీ సాయి కాలదర్పదమనాయనమః
14. ఓం శ్రీ సాయి మృత్యుంజయాయనమః
15. ఓం శ్రీ సాయి అమర్త్యాయనమః
16. ఓం శ్రీ సాయి మర్త్యాభయప్రదాయ నమః
17. ఓం శ్రీ సాయి జీవాధారాయనమః
18. ఓం శ్రీ సాయి సర్వాధారాయనమః
19. ఓం శ్రీ సాయి భక్తావన సమర్థాయనమః
20. ఓం శ్రీ సాయి భక్తావన ప్రతిజ్ఞాయనమః

21. ఓం శ్రీ సాయి అన్నవస్త్రదాయ నమః
22. ఓం శ్రీ సాయి ఆరోగ్య క్షేమదాయనమః
23. ఓం శ్రీ సాయి ధనమాంగల్య ప్రదాయనమః
24. ఓం శ్రీ సాయి బుద్ధి సిద్ధిప్రదాయనమః
25. ఓం శ్రీ సాయి పుత్ర మిత్ర కళత్ర బంధుదాయనమః
26. ఓం శ్రీ సాయి యోగక్షేమ వహాయనమః
27. ఓం శ్రీ సాయి ఆపద్బాంధవాయనమః
28. ఓం శ్రీ సాయి మార్గబంధవేనమః
29. ఓం శ్రీ సాయి భుక్తి ముక్తి స్వర్గాపవర్గదాయనమః
30. ఓం శ్రీ సాయి ప్రియాయనమః
31. ఓం శ్రీ సాయి ప్రీతివర్ధనాయనమః
32. ఓం శ్రీ సాయి అంతర్యామినేనమః
33. ఓం శ్రీ సాయి సచ్చిదాత్మనేనమః
34. ఓం శ్రీ సాయి నిత్యానందాయనమః
35. ఓం శ్రీ సాయి పరమసుఖదాయనమః
36. ఓం శ్రీ సాయి పరమేశ్వరాయనమః
37. ఓం శ్రీ సాయి పరబ్రహ్మణేనమః
38. ఓం శ్రీ సాయి పరమాత్మనే నమః
39. ఓం శ్రీ సాయి జ్ఞానస్వరూపిణేనమః
40. ఓం శ్రీ సాయి జగతః పిత్రేనమః
41. ఓం శ్రీ సాయి భక్తానాం మాతృ దాతృ పితామహాయనమః
42. ఓం శ్రీ సాయి భక్తా భయప్రదాయనమః
43. ఓం శ్రీ సాయి భక్త పరాధీనాయనమః



44. ఓం శ్రీ సాయి భక్తానుగ్రహ కరాయనమః
45. ఓం శ్రీ సాయి శరణాగత వత్సలాయనమః
46. ఓం శ్రీ సాయి భక్తి శక్తి ప్రదాయనమః
47. ఓం శ్రీ సాయి జ్ఞానవైరాగ్య ప్రదాయనమః
48. ఓం శ్రీ సాయి ప్రేమ ప్రదాయనమః
49. ఓం శ్రీ సాయి సంశయహృదయ దౌర్బల్యపాప కర్మ వాసనాక్షయకరాయ నమః
50. ఓం శ్రీ సాయి హృదయ గ్రంధిబేధకాయ నమః
51. ఓం శ్రీ సాయి కర్మధ్వంసినే నమః
52. ఓం శ్రీ సాయి శుద్ధసత్త్వ స్థితాయనమః
53. ఓం శ్రీ సాయి గుణాతీత గుణాత్మనేనమః
54. ఓం శ్రీ సాయి అనంత కళ్యాణగుణాయనమః
55. ఓం శ్రీ సాయి అమిత పరాక్రమాయనమః
56. ఓం శ్రీ సాయి జయినేనమః
57. ఓం శ్రీ సాయి దుర్ధర్షాక్షోభ్యాయనమః
58. ఓం శ్రీ సాయి అపరాజితాయనమః
59. ఓం శ్రీ సాయి త్రిలోకేషు అవిఘాతగతయే నమః
60. ఓం శ్రీ సాయి అశక్య రహితాయనమః
61. ఓం శ్రీ సాయి సర్వశక్తిమూర్తయేనమః
62. ఓం శ్రీ సాయి సురూప సుందరాయనమః
63. ఓం శ్రీ సాయి సులోచనాయనమః
64. ఓం శ్రీ సాయి బహురూప విశ్వమూర్తయేనమః

65. ఓం శ్రీ సాయి అరూపావ్యక్తాయనమః
66. ఓం శ్రీ సాయి అచింత్యాయనమః
67. ఓం శ్రీ సాయి సూక్ష్మాయనమః
68. ఓం శ్రీ సాయి సర్వాంతర్యామిణేనమః
69. ఓం శ్రీ సాయి మనోవాగతీతాయనమః
70. ఓం శ్రీ సాయి ప్రేమమూర్తయేనమః
71. ఓం శ్రీ సాయి సులభదుర్లభాయనమః
72. ఓం శ్రీ సాయి అసహాయ సహాయాయనమః
73. ఓం శ్రీ సాయి అనాథనాథ దీనబాంధవేనమః
74. ఓం శ్రీ సాయి సర్వభార భృతేనమః
75. ఓం శ్రీ సాయి అకర్మానేక కర్మసుకర్మిణేనమః
76. ఓం శ్రీ సాయి పుణ్యశ్రవణ కీర్తనాయనమః
77. ఓం శ్రీ సాయి తీర్థాయనమః
78. ఓం శ్రీ సాయి వాసుదేవాయనమః
79. ఓం శ్రీ సాయి సతాంగతయేనమః
80. ఓం శ్రీ సాయి సత్పరాయణాయనమః
81. ఓం శ్రీ సాయి లోకనాథాయనమః
82. ఓం శ్రీ సాయి పావనానఘాయనమః
83. ఓం శ్రీ సాయి అమృతాంశవేనమః
84. ఓం శ్రీ సాయి భాస్కర ప్రభాయనమః
85. ఓం శ్రీ సాయి బ్రహ్మచర్య తపశ్చర్యాది సువ్రతాయనమః
86. ఓం శ్రీ సాయి సత్యధర్మ పరాయణాయనమః



87. ఓం శ్రీ సాయి సిద్దేశ్వరాయనమః
88. ఓం శ్రీ సాయి సిద్ధసంకల్పాయనమః
89. ఓం శ్రీ సాయి యోగేశ్వరాయనమః
90. ఓం శ్రీ సాయి భగవతేనమః
91. ఓం శ్రీ సాయి భక్తవత్సలాయనమః
92. ఓం శ్రీ సాయి సత్పురుషాయనమః
93. ఓం శ్రీ సాయి పురుషోత్తమాయనమః
94. ఓం శ్రీ సాయి సత్యతత్త్వ బోధకాయనమః
95. ఓం శ్రీ సాయి కామాదిషడ్వైరిధ్వంసినేనమః
96. ఓం శ్రీ సాయి అభేదానందాను భవప్రదాయనమః
97. ఓం శ్రీ సాయి సమసర్వమత సమ్మతాయనమః
98. ఓం శ్రీ సాయి శ్రీ దక్షిణా మూర్తయేనమః
99. ఓం శ్రీ సాయి శ్రీ వేంకటేశ రమణాయనమః
100. ఓం శ్రీ సాయి అద్భుతానంత చర్యాయనమః
101. ఓం శ్రీ సాయి ప్రపన్నార్తి హరాయనమః
102. ఓం శ్రీ సాయి సంసార సర్వదుఃఖ క్షయకరాయనమః
103. ఓం శ్రీ సాయి సర్వవిత్సర్వతో ముఖాయనమః
104. ఓం శ్రీ సాయి సర్వాంతర్బహిస్థితాయనమః
105. ఓం శ్రీ సాయి సర్వమంగళకరాయనమః
106. ఓం శ్రీ సాయి సర్వాభీష్ట ప్రదాయనమః
107. ఓం శ్రీ సాయి సమరస సన్మార్గ స్థాపనాయనమః
108. ఓం శ్రీ సాయి సమర్థ సద్గురు శ్రీ సాయినాథాయనమః

- - - - -

## ★ అధ్యాయం - 1 ★

## విచ్ఛిన్నం కాబోయే కాపురాన్ని నిలబెట్టారు వంశోద్ధారకుడు జన్మించాడు

ఒకరోజు సాయంత్రం నేను నా ఆఫీసు నుండి బేబి కేర్ సెంటర్ వెళ్ళి బాబును తీసుకొని ఇంటికి వచ్చాను. మా ప్రక్కింటావిడ వచ్చి నాతో "వదిన, మీతో కొంచెం మాట్లాడాలి" అని అడిగింది. తన ముఖం వాడిపోయి ఉండటం చూసి నాకు మంచిగ అనిపించలేదు. మనసులో చాలా బాధ కలిగింది. అదేమాట నేనామెను అడిగాను "ఎందుకలా వున్నావు? ఏమిటి విషయం? నాతో ఏమైనా ముఖ్యమైన విషయం మాట్లాడాలా? మనసు విప్పి మాట్లాడు. బాబాగారి దయవల్ల నాచేతనయినంత సహాయం నీకు నేను చేయటానికి ప్రయత్నిస్తాను."

ప్రక్కింటావిడ ఏడుపు మొదలు పెట్టింది - ఏడుస్తూనే "వదిన, ఏమి చెప్పను? నేను యిల్లు వదిలి వెళ్ళిపోతున్నాను. నేను చాలా బాధల్లో వున్నాను." నాకు ఆమె మాటలు చాలా ఆశ్చర్యం కలిగించాయి. ఎందుకంటే అప్పుడామె గర్భవతి. అంతకు ముందు 3 సం॥ల వయసు గల ఒక పాప ఇలాంటి పరిస్థితిలో ఆమె నిర్ణయం చాలా పెద్ద తప్పుగా కాగలదు.

నేను ఆఫీసు నుండి వచ్చినందువల్ల కొద్దిగ అలసట అనిపించి టీ చేయటం కోసం నీళ్ళు స్టౌ పైన పెట్టి మా బాబుకు టిఫిన్ తినటానికిచ్చి ఆమెవద్ద కూర్చున్నాను. ఆమెతో అన్నాను - "ఇప్పుడు చెప్పు. వివరంగా చెబితే కదా నేను నీ మాటలు సవ్యంగా అర్థం చేసుకోగలను. సరియైన సలహా ఇవ్వగలను."

ఆమె నిదానంగా చెప్పనారంభించింది - "వదిన, నీకన్నీ తెలిసినవే. నాకు దేవుడు ఒక కూతుర్ని ఇచ్చారు కదా, తరువాత



ఒక కుమారుడు కొరకు మా ఇంట్లో అందరూ నా నుంచి ఆశిస్తున్నారు. నాకిప్పుడు 5వ నెల, డాక్టరు చెప్పినందువల్ల స్కాన్ చేయించాము, అందులో ఆడపాప అని చెప్పారు. రెండోసారి కూడా పాప అని మా అత్తవారింట్లో ఎవరికీ ఇష్టం లేదు, ప్రొద్దున్న, సాయంత్రం ఒకటే గొడవ. ఈరోజు కూడా ప్రొద్దున్నే చాలా గొడవైంది. నాకు హార్ట్‌లో చిన్న రంధ్రం వుండటం వల్ల ఎక్కువ శారీరకంగా, మానసికంగా చికాకులు పడలేను. శక్తిలేదు. ఈ కొట్లాటలవల్ల చాలా విసుగు చెందాను. ఒక ప్రక్కన ఆయన వ్యాపారం కూడా సరిగా నడవటం లేదు. ఇంకో ప్రక్క నాకు పుట్టబోయే పాపా / బాబా? ప్రశ్నవల్ల గొడవ నడుస్తూంటుంది. వారు కూడా ఏం చెప్పే స్థితిలో లేకపోవటం వల్ల అన్నీ చూస్తూ వూరుకుంటారు. అందుచేత నేను మా అమ్మ ఇంటికి వెళ్ళిపోదామనుకుంటున్నాను. మన ప్రక్కింటావిడ గూడ ఈ గొడవలని చూసి అదే సలహా ఇచ్చింది. కాని మీతో మాట్లాడి మీ సలహా కూడా తీసుకుందామని ఆగాను. నన్నేంచేయమంటావు వదిన, నా తప్పేముంది ఇందులో. నాకు సహన శక్తి లేకుండా పోయింది. నన్నెందుకు అందరూ విసుగిస్తున్నారు?"

పూర్తి వృత్తాంతం విని కొద్ది నిముషాలు మౌనంగా ఉండిపోయాను. లేచి టీ కప్పులో పోసి తీసుకొచ్చాను. ఆమెకు ఒక కప్పు అందజేసి, నేను ఒకటి తీసుకొని కూర్చున్నాను. ఆమెతో ఇలా మాటలు కొనసాగించాను - "చూడమ్మా! ఇంటిని తీర్చి దిద్దాలన్నా, పాడు చేయాలన్నా స్త్రీ యొక్క పాత్ర అతి ముఖ్యమైనది. తొందరలో ఏదేని పొరపాటుగా నిర్ణయం తీసుకున్నావంటే జీవితాంతం బాధ పడాల్సి వస్తుంది. అంతేకాదు నీ పాప భవిష్యత్తు కూడా దెబ్బతింటుంది. నా మాట వింటానంటే నీకొకటి చెపుతాను"

ఆమె వెంటనే "హా వదినా! మీరేమి చెబితే అదే చేస్తాను. మీ సలహా ప్రకారమే నేను నడుచుకుంటాను."

"ఈరోజు ఏం వారం?"

"బుధవారం"

"చాలా మంచిది. రేపు గురువారం కదా. నేను నీకొక దివ్యపూజ చెబుతాను. ఈ పూజను మనసులో పూర్తిగా విశ్వాసం పెట్టుకొని శ్రద్ధగా పూర్తి చేయి. బాబా గారి దయవల్ల నీ కష్టాలన్నీ దూరమవుతాయి.

**గురువారం నాడు స్వచ్ఛమైన బట్టలు కట్టుకొని ఒక చిన్న తెల్లని అరచేతంత రుమాలు పసుపు నీళ్ళలో ముంచి ఆరబెట్టుకొని నీ ఇంటిలోనే పూజా స్థానంలో శ్రీ సాయిబాబా గారి ధ్యానం చేస్తూ మనసులోని కోరికను చెపుతూ, ఒక రూపాయి కాని, రెండు రూపాయిలు బిళ్ళ కాని ఆ పసుపు బట్టలో పెట్టి ముడుపు కట్టు. పిదప ఆ ముడిని బాబాగారి శ్రీచరణంలో ఉంచు. నీ మనసులోని కోరిక తప్పకుండా నెరవేరుతుంది. కోరిక నెరవేరిన పిదప ఆ ముడిని తీసుకొని షిర్డి శ్రీ సాయి దర్శనార్థం వెళ్ళగలరు. బాబా గారి దర్శనం చేసుకొని పిదప ఆ ముడి దానపెట్టిలో వేసి నమస్కరించవలెను."**

ఆమె ఈ పూజా విధి తెలుసుకొని అత్యంత మనోబలంతో సంతోషంగా నివాసానికి వెళ్ళేముందు మనసులోనే సంకల్పించుకొని "నా కోరిక తీర్చే కల్పతరువు శ్రీ సాయినాధ్ మహరాజ్ దర్శనార్థం కొరకు షిర్డి తప్పకుండా వెళతాను" అని నాకు సమాధానమిచ్చి వెళ్ళిపోయింది.

రెండోరోజు గురువారం సాయంత్రం ఆఫీసునుండి వచ్చి నేనామె యింటి గుమ్మంలోకి పోయి ఆమెను పిలిచాను. అంతలో ఆమె బయటకు వచ్చి "వదిన మీరు పదండి నేను వస్తున్నాను" కొద్దిసేపు తరువాత ఆమె మా ఇంటికి వచ్చింది. "వదిన అద్భుతమైన చమత్కారం జరిగింది. నా జీవితంలో వసంతం వచ్చింది. మీరు



చెప్పిన విధంగా ఈ రోజు గురువారం దివ్యపూజ చేసాను. తదనంతరం నా సంసారంలో మార్పులు రావడం మొదలయ్యింది. నా అత్తగారు ఈ రోజు డాక్టరు వద్దకు తీసుకు వెళ్ళారు. డాక్టర్ స్కాన్ రిపోర్ట్ చూసి ఏదో సరిగా కనిపించటం లేదని మళ్ళీ స్కాన్ చేయించమని చెప్పారు. రెండోసారి తీసిన స్కాన్ రిపోర్ట్ చూడడానికి ప్రయత్నిస్తే అక్కడ ఎలక్ట్రిసిటీ ఫ్లక్చ్యువేషన్స్ వల్ల సరిగ్గా కనిపించలేదు. నన్ను, అత్తగారిని స్వయంగా డాక్టర్ గారు తన కారులో కూర్చోపెట్టుకొని తన ఇంటికి తీసుకొని వెళ్ళారు. స్కాన్ రిపోర్ట్‌ను అక్కడ మరియొక సారి చూడడానికి ప్రయత్నించారు. రిపోర్ట్‌లో క్లియర్‌గా మగపిల్లవాడని తెలిసింది. నా ఆనందానికి అంతులేదు. నిన్నటి స్కాన్ రిపోర్ట్ తప్పని నిరూపించి బాబా గారు నా కోరికను స్వీకరించిన మాట స్పష్టపరిచారు.

కొద్దినెలల తరువాత ఆమె ఒక మగపిల్లవాడిని ప్రసవించింది. పిదప ఆమె ద్వారా తన భర్త యొక్క వ్యాపారం మంచిగ నడుస్తుందని తెలిసి చాలా సంతోషం కలిగింది. అంతేకాకుండా శీఘ్రకాలంలో ఒక కారు కూడా కొనుక్కున్నారు. ప్రస్తుతం ఇద్దరు పిల్లలతో వారు సుఖంగా జీవనం సాగిస్తున్నారు.

బాబాగారు నా పరువు కాపాడారు. నా పక్కింటావిడ జీవితాన్ని సరిదిద్ది వారి కోరిక ప్రకారం వంశోద్ధారకుడిని ప్రసాదించారు.

**ఇదే శ్రీ సాయి దివ్యపూజ యొక్క చమత్కారం.**

**అనంతకోటి బ్రహ్మాండ నాయక రాజాధి రాజ యోగిరాజ పరబ్రహ్మ శ్రీ సచ్చిదానంద సద్గురు సాయినాథ్ మహరాజ్‌కీ జై.**

-----

# ★ అధ్యాయం - 2 ★

## మద్యపానం వదిలెను

శకుంతలాబాయి నా ఇంట్లో మరియు 2,3 ఇళ్ళలో పనిచేసుకొని తను జీవితం గడిపేది. తనకు పెండ్లీడుకొచ్చిన కుమార్తె ఉన్నది. తనతోపాటు ఇళ్ళలో పనిచేయడానికి తోడుగా తన కుమార్తెను కూడా తీసుకొని వస్తూండేది. తన భర్త మద్యపానం చాలా చేసేవాడు. ఎలక్ట్రిక్ వైరింగ్ పని తెలిసినవాడు కాని పని చేయడానికి వెళ్ళేవాడు కాదు. చాలా గొడవ మనిషి. ఏరోజైనా కొంత సంపాదన వచ్చినా తన త్రాగుడుకే ఖర్చు చేసేవాడు. ఇంట్లో ఒక్క నయాపైసా ఇచ్చేవాడు కాదు.

నా ఇంట్లో రోజూ ప్రొద్దున, సాయంత్రం శ్రీ సాయికి పూజ హారతి చేయడం చూసి ఆమె మనసులో ఆశ కలిగి, తన దుఃఖం నాతో చెప్పుకుంటే తీరుతుందని నా వద్దకు వచ్చి తన బాధను చెప్పుకుంది. నేను శ్రీ సాయి దివ్య పూజను గురించి శకుంతలకు వివరంగా చెప్పి తన భర్తను ఒక ఆదివారం నాడు మా ఇంట్లోని శ్రీ సాయి దర్బారలో బాబా గారి శ్రీ చరణంకు నమస్కారం చేయించి విభూతి తీసుకొని వెళ్ళమన్నాను. ఆమె అదే విధంగా చేసింది. ఆదివారంనాడు తన భర్తతో కలిసి వచ్చి శ్రీ దివ్యపూజ చేయుండం కొరకు సంకల్పం చేసుకుని బాబా గారికి నమస్కరించి విభూధి పెట్టుకొని వెళ్ళింది.

కొద్ది రోజులలోనే ఆమె భర్త మద్యపానం చేయటం మానేసాడు. తన పని మొదలు పెట్టి వచ్చిన డబ్బంతా శకుంతల చేతిలో పెట్టేవాడు. అంతేకాదు తన కుమార్తె వివాహం కొరకు డబ్బు దాచడం మొదలుపెట్టాడు. కొద్ది నెలల తరువాత ఆ క్షణం వచ్చింది. శకుంతల కోరిన విధంగానే వాళ్ళమ్మాయి వివాహం సంతోషంగా జరిపించారు. ఇప్పుడు శకుంతల బాబా గారి అనన్య భక్తురాలు.

**ఇదే శ్రీ సాయి దివ్యపూజ యొక్క చమత్కారం.**

**అనంతకోటి బ్రహ్మాండ నాయక రాజాధి రాజ యోగిరాజ పరబ్రహ్మ శ్రీ సచ్చిదానంద సద్గురు సాయినాథ్ మహరాజ్‌కీ జై.**

- - - - -



# ★ అధ్యాయం - 3 ★

## రెండుసార్లు మొదటి గురువారం నాడే కోరిక తీరినది.

నా పేరు సంధ్యా యాదవ్, ఎచ్.ఐ.జి, ఇండోర్‌లో హాస్టల్ నడిపిస్తున్నాను. మా నాన్నగారు శ్రీ సాయిబాబా గారి పరమ భక్తులు. నా చెల్లెలు ఇండోర్‌కి దగ్గరలో బద్నగర్‌లో ఉంటుంది. ఆమెకూడా బాబా గారిని పూజిస్తుంది. ఒకరోజు ఆమె నాకు ఫోన్ చేసి - "అక్కా ఇండోర్‌లో అనూప్ నగర్‌లో వుండే శ్రీమతి కె. పద్మావతి గారింట్లో బాబాగారి దర్బార్ వుంది. అక్కడి నుంచి శ్రీ సాయి దివ్యపూజ కొన్ని పుస్తకాలు నాకు పంపించు."

నేను శ్రీమతి కె. పద్మావతి ఇంటిలోని శ్రీ సాయి దర్బార్‌కు వెళ్ళాను. అక్కడి నుంచి కొన్ని శ్రీ సాయి దివ్యపూజ పుస్తకాలు తీసుకొని బద్నగర్‌లో ఉండే నా చెల్లెలకు పంపించాను. అందు నుండి ఒక పుస్తకం నా గురించి ఉంచుకున్నాను. నేను కూడా శ్రీ సాయి దివ్యపూజ 5 గురువారాలు మొక్కుకొని విధి పూర్వకంగా పూజ చేయడం ప్రారంభించాను. ప్రతి గురువారం అనూప్ నగర్ శ్రీ సాయి దర్బార్‌కు వెళుతుంటాను.

నాకు మొదటి గురువారం నాడే శ్రీ సాయి దివ్యపూజ ఫలించినది. నా భర్తకు కొంత ధనం వ్యాపార రీత్యా చాలా రోజుల నుండి దక్కకుండా ఉండింది. మొట్ట మొదటి గురువారం నాడే ఆ ధనం నాకు అప్రయాసంగా ప్రాప్తమైంది. నాకు చాలా ఆనందంతో పాటు ఆశ్చర్యం కలిగింది.

నా చిన్న కూతరు ఈశా మహారాష్ట్రలో చదువుతుంది. రాత్రిపూట ఒకనాడు 6.00 గంIIలకు చాలా గాబరాగా నాకు ఫోన్ చేసింది. - "రేపు నా రెండో సెమిస్టర్ ఫలితాలు వస్తున్నాయి. ఇక్కడ అందరూ చెపుతున్నారు 17% మాత్రమే ఫలితాలు వచ్చాయి. నాకు చాలా భయంగా ఉంది. నేను పాసవ్వాలని భగవంతుడిని ప్రార్థించు." నేను ఈశాకు ధైర్యం చెప్పాను. ఆరోజు బుధవారం, ఆ మరునాడే నా మొదటి మొక్కు 5 వారాలు సంపూర్ణంమవుతున్నాయి. బాబా గారిని వేడుకొని ఈశా గురించి 5 గురువారాలు మొక్కు సంకల్పించుకున్నాను. రెండవరోజు గురువారం మధ్యాహ్నం 4.00 గంIIలకు ఈశా ఫోన్ చేసింది. చాలా సంతోషంగా తను పాసైన విషయం చెప్పింది. ఈవిధంగా నా రెండు కోరికలు మొదటి గురువారం నాడే తీరినవి. నేను మొక్కుకున్న ప్రకారంగా 5 గురువారాలు యధావిధిగా శ్రీ సాయి దివ్యపూజ చేసాను. బాబాగారికి కృతజ్ఞతలు తెలుపుకున్నాను.

*ఇదే శ్రీ సాయి దివ్యపూజ యొక్క చమత్కారం.*

**అనంతకోటి బ్రహ్మాండ నాయక**

**రాజాధి రాజ యోగిరాజ పరబ్రహ్మ**

**శ్రీ సచ్చిదానంద సద్గురు సాయినాథ్ మహరాజ్‌కీ జై.**

-----



## ★ అధ్యాయం - 4 ★

### సొంత ఇల్లు కొనగలిగాము.

నా పేరు వందనారావ్, బాల్లంజ్ మందుర్వార్‌లో నివసిస్తున్నాను. ఒక ఇల్లు అద్దెకు తీసుకుని ఉంటున్నాము. ప్రతి ఒక్కరికి వారి వారి జీవితంలో సొంతంగా ఒక ఇల్లు ఉండాలని కలలు కనే హక్కు ఉంటుంది. అలాగే నేను కూడా నా జీవిత ధ్యేయంగా భావించేదాన్ని ఎప్పటికైనా ఒక సొంత ఇల్లు ఉండాలని. నేను అద్దెకు ఉండే ఇల్లే కొనుక్కోవాలని మనసారా ఆశ పడేదాన్ని. కాని నా ఆర్థిక స్థితి సరిగా లేకపోవడం వలన నా ఆశ ఫలించలేదు.

మందుర్వార్‌లోని ఫారెస్ట్ కాలనీలో శ్రీ సాయిబాబా గారి మందిరం ఉంది. నేను ఆ మందిరానికి తరచూ వెలుతుంటాను. అక్కడ ఒక శ్రీ సాయి భక్తులు శ్రీ అనిల్ తివారి గారితో పరిచయం కలిగింది. మాటల్లోనే ఆయనతో నా ఆర్థిక స్థితి సరిగా లేకపోవడం సొంత ఇంటి ఆశ నెరవేరకపోవటం గురించి చెప్పాను. తివారి గారు షిర్డి నుండి తీసుకొచ్చిన శ్రీ సాయిబాబా గారి ఒక చిన్న ప్రతిమతోపాటు శ్రీ సాయి దివ్య పూజ పుస్తకం ఇచ్చి ఈ పుస్తకంలో ఇచ్చిన ప్రకారంగా పూజ చేస్తే బాబాగారు మీ కోరికను తప్పక తీరుస్తారు అని చెప్పారు. నేను వెంటనే 7 గురువారాలు పూజ చేస్తానని సంకల్పించుకొని పూజ ఆరంభించాను. 2,3 వారాలు తరువాత మళ్ళీ గుడిలో తివారి గారిని కలవగలిగాను. తివారిగారు నాతో ఇలా అన్నారు - "మీరు దివ్యపూజ మొదలు పెట్టారా లేదా?" నేను ఆయనతో నిరాశగా ఇలా అన్నాను - "దివ్యపూజ ఆరంభించాను. కాని నాకెందుకో అనిపిస్తోంది నా కోరిక నెరవేరదని."

తివారి గారు ఆశ్చర్యంగా మళ్ళీ నన్ను అడిగారు - "మీరు పూజ ఏవిధంగా చేస్తున్నారు"

నేను ఇలా జవాబిచ్చాను - "పుస్తకంలో రాసిన ప్రకారం పూజ చేస్తున్నాను. కాని 108 నామాలు మాత్రం చదువట్లేదు"

వెంటనే తివారిగారు నాతో ఇలా అన్నారు - "అష్టోత్తర శతనామావళి చదువుతూ పూలు కాని, పూరేకులు గాని బాబాగారిపై వేస్తూ పూజ చేయాలి. మీరు ఇలా చేసినచో మీ కోరిక తప్పకుండా బాబా తీరుస్తారు"

ఆయన చెప్పిన విధంగా రెండోసారి మొదలు పెట్టి 7 గురువారాలు పూజ చేసాను. 7వ గురువారం రాగానే పరిస్థితులు అన్నీ నాకనుకూలంగా మారిపోయాయి. అవసరమైన ధనం కూరినది. ఏ ఇంట్లో అద్దెకుండేదాన్నో అదే ఇల్లు నా పేరున 7వ గురువారం రిజిస్టర్ అయ్యింది.

**ఇదే శ్రీ సాయి దివ్యపూజ యొక్క చమత్కారం.**

***అనంతకోటి బ్రహ్మాండ నాయక రాజాధి రాజ యోగిరాజ పరబ్రహ్మ శ్రీ సచ్చిదానంద సద్గురు సాయినాథ్ మహరాజ్‌కీ జై.***

-----

## ★ అధ్యాయం - 5 ★

## ఉద్యోగం దొరికింది

1. నా పేరు సుమన్ అస్థానా, నేను మనోరమాగంజ్, ఇండోర్‌లో ఉంటాను. నా కొడుకు గౌరవ్ అస్థానా, ఉజ్జయిన్ నుండి ఎమ్.బి.ఎ. చేస్తున్నాడు. ఈ మధ్య ఐ.పి.ఎస్. కాలేజ్ ద్వారా క్యాంపస్ సెలక్షన్స్‌లో ఐసిఐసిఐ బ్యాంక్ మేనేజర్ పదవి గురించి 8 మందిని తీసుకున్నారు. అందులో గౌరవ్ అస్థానా కూడా ఉన్నాడు.

మాకు చాలా సంతోషం కలిగినది. అతని అపాయింట్‌మెంట్ లెటర్ గురించి ఎదురుచూస్తూ 6 నెలలు



దాటిపోయింది. మిగతా 7 మందికి ఆర్డర్ దొరికింది. గౌరవ్‌కు మాత్రం ఎందుకనో లెటర్ రాలేదు. చాలా బాధపడుతుండే వాడు. కొద్ది రోజుల తరువాత ఆశ ఒదులుకున్నాడు.

నేను గౌరవ్‌కి ధైర్యం చెబుతుండేదాన్ని. బాబా పట్ల విశ్వాసం ఉంచమని చెపుతుండేదాన్ని. ఒకరోజు శ్రీ సాయి దివ్య పూజ గురించి గౌరవ్‌కు చెప్పి, 5 గురువారాలు సంకల్పం చేసుకోమన్నాను. గౌరవ్ అదేవిధిగా 5 గురువారాలు మొక్కుకుని దివ్యపూజ ఆరంభించాడు. 4 గురువారాలు అయినవి. 13వ తేది డిసెంబర్ 2005 నాడు గౌరవ్‌కు అపాయింట్‌మెంట్ లెటర్ వచ్చింది. 5వ గురువారం పూర్తి అయ్యేముందే గౌరవ్ కోరిక తీరింది.

2. నా పేరు స్మితా పూజారి, నేను మాల్వాప్రేడ్, విజయ్‌నగర్, ఇండోర్‌లో ఉంటాను. నేను నా తమ్ముని గురించి అతని ఉద్యోగం గురించి 11 గురువారాలు సంకల్పించుకొని శ్రీ సాయి దివ్యపూజ ఆరంభించాను. 10వ గురువారం నాడు నా కోరిక తీరింది. 11వ గురువారం నాడు యధావిధిగా ఉద్యాపన చేసి షిర్డి వెళ్ళి మొక్కు చెల్లించుకున్నాను.

3. నా పేరు స్మితారావ్. నేను వైభవ్‌నగర్, ఇండోర్‌లో ఉంటాను. నాకు శ్రీ సాయి దివ్యపూజ గురించి తెలియగానే నా ఉద్యోగం గురించి 5 గురువారాలు మొక్కుకున్నాను. 2వ గురువారమే నాకు ఉద్యోగం దొరికింది.

**ఇదే శ్రీ సాయి దివ్యపూజ యొక్క చమత్కారం.**

***అనంతకోటి బ్రహ్మాండ నాయక***

***రాజాధి రాజ యోగిరాజ పరబ్రహ్మ***

***శ్రీ సచ్చిదానంద సద్గురు సాయినాథ్ మహరాజ్‌కీ జై.***

-----

## ★ అధ్యాయం - 6 ★

### వివాహం నిశ్చయమయినది

నా పేరు శకుంతల సిన్హా, ఎమ్.ఐ.జి. ఇండోర్‌లో ఉంటున్నాను. నా పుత్రుడు నీరజ్‌కుమార్ యొక్క వివాహానికై ఎన్నో సంబంధాలు చూసాను. కాని ఎక్కడా కుదరలేదు. చాలాకాలంగా ఈ విషయంలో బాధ కలుగుతుండేది. శ్రీ సాయి దివ్య పూజ గురించి తెలిసి 11 గురువారాలు మొక్కుకుని పూజ ఆరంభించాను. ప్రతి గురువారం విధి పూర్వకంగా దివ్య పూజ చేయడం మొదలు పెట్టాను.

బాబా గారి కృపవల్ల శ్రీ సాయి దివ్య పూజ ఫలించింది. 7వ గురువారం ఒక యోగ్యురాలైన కన్యతో నా పుత్రుని వివాహ సంబంధం కుదిరింది. ఇప్పుడతనికి శీఘ్రమే కళ్యాణం జరుగకలదు.

**ఇదే శ్రీ సాయి దివ్యపూజ యొక్క చమత్కారం.**

**అనంతకోటి బ్రహ్మాండ నాయక**
**రాజాధి రాజ యోగిరాజ పరబ్రహ్మ**
**శ్రీ సచ్చిదానంద సద్గురు సాయినాథ్ మహరాజ్‌కీ జై.**

-----



## ఆరతి

ఆరతి సాయి బాబా సౌఖ్యదాతార జీవా ॥ చరణర రజతాలీ।
ద్యావాదాసా విసావా। భక్తాం విసావా।
జాళూనియా అనంగ ః స్వ స్వరూపపీరాహే దంగ।
ముముక్ష జన దావీ। నిజడోలా శ్రీ రంగ। డోళాః ఆః
జయా మనీ జైసా భావ! తయా తైసా అనుభవ!
దావిసీ దయాఘనా! ఐసీ తుఘీ హే మావ। తుఘీ। ఆ 2
తుమచే నామ ధ్యాతా! హరే సంసృతి వ్యధా ః
అగాధ తవ కరణీ! మార్గ దావిసి అనాధా ।దావి। ఆ 3
కలియుగీ అవతార! సగుణ బ్రహ్మాసచార
అవతీర్ణ ఝూలాసే! స్వామీ దత్తదిగంబర ॥ ద - ఆ 4
ఆఠాదివసా గురువారీ! భక్తకరీతి వారి!
ప్రభువద వహోవయా! భవభయనివారీ ॥ భ-ఆ॥ 5
మాఝూ నిజద్రవ్యఠేవ! తవచరణరజసేవా।
మాగణే హేంచి ఆతా! తుహ్మా దేవాధిదేవా ॥ దే-ఆ ॥ 6
ఇచ్ఛితా దీనచాతక। నిర్మలతోయ నిజసూఖ
పాజావే మాధవాయ ॥ సంభాళ అవూళిభాక ॥ అవు-ఆ॥ 7

సాయి రహమ్ నజర్‌కరనా, బచ్చోంకాపాలన కరనా
జానా తుమనే జగత్పసారా, సబహీ, ఝూర్‌జమానా ॥ సా॥
మై అంధాహూా బందా అపకా, ముఝుసే ప్రభు దిఖిలానా ॥ సా॥
దాస్ గనూకహే అబ్‌క్యాబోలూ, థక్‌గయి మేరిరసనా ॥ సా॥

రహమ్ నజర్‌కరో, అబ్ మోరే సాయి.
తుమబీన్ నహీముఝే మాబాప్ భాఈ . రహమ్ .
మై అంధాహూ, బందా తుహ్మారా.
మై నాజానూ. (2) అల్లా ఇలాహీ . రహమ్ .
ఖాలీజమానా, మైనే గమాయా.
సాథీ ఆఖర్‌కా (2) కియానకోఈ . రహమ్ .
ఆపనే మస్‌జిద్‌కా ఝూడూ గనూహై.
మాలిక్ హమారే (2) తుమ్ బాబాసాఈ . రహమ్ .

# సాయిమా యొక్క పరిచయము



**శ్రీమతి కె. పద్మావతి** - శ్రీ షిరిడీ సాయినాథుని అనన్య భక్తురాలు. ఈవిడ 27.4.1964 (ఆంధ్రప్రదేశ్‌లో జన్మించెను) వీరి నాన్నగారు హైదరాబాద్‌లో అసిస్టెంట్ కమీషనర్ ఆఫ్ లేబర్ పదవిలో ఉండినారు. వీరిపై నాన్నగారి ప్రభావం 'లా' పుస్తకాలు వ్రాయుటకు ప్రేరణ అయినది. చిన్నతనం నుండి శ్రీ సాయిబాబాపై వీరికి ప్రగాఢ విశ్వాసం ఉనది.

'లా' పుస్తకాలు వ్రాయటంతోపాటుగా బాబాగారిపట్ల భక్తి జనంలో జాగృతం చేయటం కొరకు బాబా గారి మహిమ కేవలం దేశంలోనే కాకుండా విదేశంలో కూడా ప్రచారం చేయాలనే ఉద్దేశంతో శ్రీ సాయిబాబా గారి సమాధికి పూర్వం మరియు పిదప లీలలపై ఆధారపడిన ఆధ్యాత్మిక పత్రిక **"సాయి మిరకల్స్"** జూన్ 2003లో ప్రారంభించిరి. ఈ పత్రిక భక్తులకు అత్యంత ప్రీతిపాత్రమైనది.

పిదప వీరి ద్వారా **"హమారే షిర్డీ వాలె సాయిశ్రీ షెహన్‌షా హోంకా షెహన్‌షా, షెహన్‌షా కే సిర్‌మోర్"** పుస్తకం 26.1.2005లో షిర్డి సమాధి మందిరంపై శ్రీ సాయిబాబా సంస్థాన్ యొక్క అధ్యక్షులు ద్వారా లోకార్పణం చేయడమైనది.

పిదప ఏప్రిల్ 2005 శ్రీరామ నవమి రోజు **"శ్రీ సాయి దివ్యపూజ (హిందీ)"** పుస్తకం ప్రకాశింపబడినది. ఈ పుస్తకంలోని తెలుపబడిన విధంగా అద్భుత చమత్కార పూరిత దివ్యపూజ చేయుటం వలన శ్రీ సాయి భక్తులకు సుఖ శాంతి, సమృద్ధి మరియు కీర్తి ప్రాప్తం అవుతున్నాయి. ఈ రెండు పుస్తకాలకు దేశ విదేశాల భక్తుల ద్వారా మరియు దేవి అహల్య విశ్వ విద్యాలయం, ఇందౌర్, తులనాత్మక భాష మరియు సంస్కృతి అధ్యయనశాల యొక్క ఆచార్యుల ద్వారా ప్రశంశలు దొరికినవి.

పిదప వీరి ద్వారా వ్రాయబడిన **"శ్రీసాయిధ్యాన్"** మరియు **"సాయి మానే తంత్రమంత్ర్ సే కైసే బచాయా?"** విజయదశమి 2005 నాడు ప్రకాశింపబడినది. 2006లో **"శ్రీ సాయి దివ్యపూజ"** గుజరాతి, మరాఠి భాషల్లో ప్రకాశింపబడినది. 22 మార్చి, 2008 హోళీ రోజున షిర్డి శ్రీ సాయిబాబా వారి సంస్థాన్ ట్రస్టీ ద్వారా **"శ్రీ సాయి దివ్యపూజాకి మహిమ"** మరియు **"మేరే షిర్డి సాయి మహాన్"** పుస్తకాలు లోకార్పణం చేయుబడినది. ప్రస్తుతం వీరి ద్వారా వ్రాయబడిన **"శ్రీ సాయి దివ్యపూజ"** తెలుగు, తమిళ, ఒరియ భాషల్లో కూడా ప్రజలకు అందివ్వడం కొరకు ప్రయత్నింపబడుతున్నది. ఆ ప్రయత్నం సఫలమై **"శ్రీ సాయి దివ్యపూజ"** తెలుగులో నున్నది.

వీరిపై కులదేవి మాతా మరియు శ్రీ సచ్చిదానంద సద్గురు శ్రీ సాయి మహారాజుల యొక్క కృపా కటాక్షములు ఉన్నవి. పైన వివరించబడిన శ్రీ సాయి సాహిత్యం చదివిన పిదప వీరిని సాయి భక్తులు వీరిపై శ్రీ సాయి మరియు దేవి మాతా యొక్క కృపకు సార్థకనామము యిస్తూ **"సాయిమా"** అని సంబోధించడం ప్రారంభించారు.